ప్రజాశక్తి
మంగళవారం 6 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ట్రాక్టర్‌తో తొక్కించి..

అంగన్‌వాడీ కార్యకర్త హత్య

- మృతురాలి భర్త టిడిపి నాయకుడు
- నిందితుడు మృతురాలికి సమీప బంధువు, వైసిపి నేత..
- వైసిపి పాలనతో హత్యా రాజకీయాలు అధికమయ్యాయి: దేవినేని ఉమా

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దేవినేని

హనుమాయమ్మ (ఫైల్)

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీ పరిధి లోని రాయవారి పాలెం గ్రామ అంగన్ వాడీ కార్యకర్తను అదే గ్రామానికి చెందిన వైసిపి నేత అయిన సమీప బంధువు ట్రాక్టర్‌తో తొక్కించి.. హత్య చేసిన ఘటన సోమవారం జరిగింది. రాయవారిపాలెం 187వ నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో సవలం హనుమాయమ్మ(52) కార్యకర్తగా పనిచేస్తోంది. హనుమాయమ్మ భర్త సవలం సుధాకర్ గ్రామ టిడిపి నాయకుడిగా ఉన్నారు. టంగుటూరులో పార్టీ కార్యక్రమం నిమిత్తం సుధాకర్ సోమవారం ఉదయమే వెళ్లారు. హనుమాయమ్మ గ్రామంలోని ఇంటి సమీపంలో ఉన్న బోరు నుండి నీరు తెచ్చుకుంటుండగా సమీప బంధువు, వైసిపి నాయకుడు సవలం కొండలరావు హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీ కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదంలో హనుమాయమ్మ మరణించలేదని తెలుసుకొని మళ్లీ ట్రాక్టర్‌ను వెనక్కి ▶ 2లో

టంగుటూరులో టెన్షన్..టెన్షన్..

చిరిగిన ఎమ్మెల్యే స్వామి చొక్కా

- 'చెంబులతో వైసిపి నిరసన' నేపథ్యంలో ఉద్రిక్తత
- హైడ్రామా నడుమ అశోక్‌బాబు హౌస్ అరెస్టు
- ఎమ్మెల్యే స్వామిపై పోలీసుల నిర్బంధం
- పోలీసులతో తోపులాటలో చిరిగిన 'స్వామి' చొక్కా..

చెంబులతో వైసిపి శ్రేణుల ర్యాలీ

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి చేపట్టిన 'చెంబులతో నిరసన' టంగుటూరులో సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది. హైడ్రామా నడుమ పోలీసులు వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబును హౌస్ అరెస్టు చేశారు. ఎమ్మెల్యే స్వామిపై పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. పోలీసులతో జరిగిన తోపులాటతో ఎమ్మెల్యే స్వామి చొక్కా పూర్తిగా చిరిగిపోయింది. హైవేపై టిడిపి శ్రేణులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఎమ్మెల్యే స్వామిని పోలీసులు జీబులో ఎక్కించుకొని హైవేపై పలు సార్లు తిప్పి.. తర్వాత ఆయన స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో దింపేశారు.

గత టిడిపి ప్రభుత్వంలో కొండపి నియోజకవర్గంలో మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు బాధిత లబ్ధిదారులతో కలిసి చెంబులతో ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ఇంటి వద్దకు 'చలో నాయుడుపాలెం' అంటూ ఆదివారం ప్రకటించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు అశోక్‌బాబు చెంబులతో వస్తే తాము అంతకు రెట్టింపు జనంతో ఎదుర్కొంటామని ప్రకటించి ఫినాయిల్‌తో 'చలో టంగుటూరు' పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎలాంటి అల్లర్లు జరుగుతాయో అని స్థానిక పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. టంగుటూరులో పోలీసులు భారీగా మోహరించారు. అశోక్‌బాబు హౌస్ అరెస్టు నేపథ్యంలో భారీ హైడ్రామా నడిచింది. సోమవారం ఉదయాన్నే అశోక్‌బాబును హౌస్ అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఆయన ఇంటికి వెళ్లగా.. అప్పటికే ఆయన బయటకు వచ్చేసినట్లు సమాచారం. ఉదయం 8:30 సమయంలో అశోక్ బాబు పార్టీ కార్యాలయం వద్ద ఉన్నాడని తెలుసుకొని... అక్కడికి వెళ్లారు. అశోక్‌బాబును హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు.

చిరిగిన ఎమ్మెల్యే స్వామి చొక్కా

చేతనైతే ప్రజాక్షేత్రంలోనే పోరాటం చేయాలి తప్ప ఇలాంటి కవ్వింపు చర్యలతో మీకే నష్టం అని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా ▶ 2లో

రక్తపుమడుగులో ఉన్న కె.వెంకటేశ్వర్లు, ఇన్‌సెట్లో ఫైల్ ఫొటో

గన్‌తో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

▶ 3లో

హనుమాయమ్మ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

▲ 2లో



ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కూలీలు

సమస్యలు పరిష్కరించాలని

'ఉపాధి' కూలీల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉపాధి కూలీలకు ప్రతిరోజూ ఫొటో తీసే విధానాన్ని ఎత్తివేయాలని, మేట్ల వ్యవస్థను కొనసాగించాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు తగ్గకుండా పని కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఫొటో తీసే విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో వచ్చిన యంత్రాల వల్ల కూలీలకు పనిదినాలు బాగా తగ్గిపోయాయని, చట్టంలో 100 రోజులు పని కల్పించాలని ఉన్నప్పటికీ ఆచరణలో ఎక్కడా కూడా 50 రోజులకు మించి పని చూపించటం లేదని అన్నారు. రెండు వందల రోజులు పని కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిందని, ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని అన్నారు. అందులో భాగంగా మేట్ల వ్యవస్థను రద్దు చేయడం, సమ్మర్ అలవెన్స్ తీసివేయటం. ఇతర అలవెన్స్ తొలగించడం, బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయడం, పని వేళల్లో మార్పు, బడ్జెట్లో కోత తదితర అంశాలు ఉన్నాయన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ అప్లికేషన్ వచ్చిన తర్వాత అర్హులైన వందలాది మంది జాబ్ కార్డులు రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని పరీక్షించుకోవడానికి గతంలో మాదిరిగా పనిముట్లు ఇవ్వాలని, చేసిన పని వివరాలు తెలిపే స్లిప్పులు ఇవ్వాలని, ఎవరు చేసిన పనికి వారికి కొలత తీసి విడివిడిగా కూలి నిర్ధారించి చెల్లించాలని ▶ 2లో

ఫిర్యాదులను పట్టించుకోకుంటే కఠినచర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'జగనన్నకు చెబుదాం' పోర్టల్‌లో నమోదయ్యే ఫిర్యాదులను పట్టించుకోకపోతే అధికారులపై కఠినచర్యలు ఉంటాయని కలెక్టర్ పి.రంజిత్‌బాషా హెచ్చరించారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టరుకు విన్నవించుకున్నారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కారమార్గం చూపగా మిగిలినవి వాటిని పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదులు వెళతున్నాయనే విషయాన్ని అధికారులు గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. గడువులోగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువు దాటే వరకు ఉండరాదన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్లో వచ్చే అర్జీల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. పలువురికి షోకాజ్ నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. పంచాయతీశాఖ, విద్యుత్, పోలీస్ శాఖలో అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల వారీగా అధికారులతో ఆయన సమీక్షించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌ను ప్రతిరోజూ ప్రతి శాఖ అధికారులు విధిగా పరిశీలించాలన్నారు. ఆయా శాఖలలో నమోదయ్యే అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించడానికి కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయలన్నింటిలో ఈ-ఆఫీస్ విధానం పక్కాగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశారు. జిల్లా అధికారులందరికీ డిజిటల్ కీ ఉండాలని స్పష్టం చేశారు. 110 మంది గర్భిణుకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో హైజెన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్. శ్రీధర్, డి.ఆర్.ఒ లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.

ట్రాక్టర్‌తో తొక్కించి అంగన్‌వాడీ కార్యకర్త హత్య

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువచ్చి హనుమాయమ్మ మీదుగా ట్రాక్టర్‌ను నడిపి హత్య చేసినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో హనుమాయమ్మకు నడుం కింద భాగం అంతా తీవ్ర గాయాలయ్యాయి. టంగుటూరు 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో ఒంగోలు నుండి వచ్చిన 108వ వాహనంలోని ఫార్మసిస్ట్ రుధిర హనుమాయమ్మకు ప్రథమ చికిత్స చేసి ఒంగోలు రిమ్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. హనుమాయమ్మకు దాయాదులుగా ఉన్న సవలం కొండలరావు కుటుంబానికి, హనుమాయమ్మ కుటుంబానికి గత కొన్ని సంవత్సరాలుగా భూ వివాదాలు, ఇతర కుటుంబ కలహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే హనుమాయమ్మ హత్యకు ఒడిగట్టినట్లు స్థానికులు భావిస్తున్నారు. హనుమాయమ్మ మృతి సమాచారం తెలుసుకున్న కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హనుమాయమ్మ మృతికి గల కారణాలను ఎమ్మెల్యే డాక్టర్ స్వామి జిల్లా ఎస్పీ మలికగర్గ్‌కు వివరించారు. ఆమె మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి..

హనుమాయమ్మకు నివాళులర్పించిన దేవినేని ఉమా

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో హత్యా రాజకీయాలు అధికమయ్యాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన టంగుటూరు పంచాయతీ పరిధి రాయవారిపాలెంకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త సవలం హనుమాయమ్మ భౌతిక కాయాన్ని సోమవారం సాయంత్రం ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో సందర్శించి.. నివాళులర్పించారు. హనుమాయమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. హనుమాయమ్మ హత్యను ఉమా తీవ్రంగా ఖండించారు. వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హనుమాయమ్మ భర్త సవలం సుధాకర్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, నాయకులు ఈదర ప్రభాకర్, డాలు వెంకట్రావు, మేడికొండ శ్రీనివాసరావు, కసుకుర్తి భాస్కర్ పాల్గొన్నారు.

టంగుటూరులో టెన్షన్..టెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ బాల వీరాంజనేయ స్వామి వైసీపీ నాయకులకు హితవు పలికారు. వైసీపీ ఇన్చార్జి ప్రకటన తెలుసుకునే మా నాయకులు స్వచ్ఛందంగా నాయుడుపాలెం వచ్చారని ఎమ్మెల్యే స్వామి పేర్కొన్నారు. పోలీసులు తమ మాటలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తనపై, తమ నాయకులపై నిర్బంధం విధించడం ఏమిటని పోలీసులు తీరును ఎమ్మెల్యే తప్పు పట్టారు. నాయకులతో కలిసి జాతీయ రహదారిపైకి వచ్చిన ఎమ్మెల్యే స్వామిని పోలీసులు బలవంతంగా వ్యాన్‌లోకి ఎక్కించారు. కొంత సేపు జాతీయ రహదారిపైనే టిడిపి నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో టిడిపి నాయకులు పోలీసుల తీరును నిరసిస్తూ జాతీయ రహ దారిపై కొంత సేపు బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో నాయుడు పాలెం – టోల్ ప్లాజా మధ్యలోని జాతీయ రహదారిపై దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. టిడిపి నాయకులు, పోలీసుల మధ్య తోపులాట లో ఎమ్మెల్యే స్వామి షర్టు పూర్తిగా చిరిగింది. ఎమ్మెల్యే స్వామిని కొంతసేపు పోలీసు వాహనంలోనే జాతీయ రహదారిపై తిప్పి.. ఆయన స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో దింపేశారు.

దమ్ముంటే బహిరంగ చర్చకు రా.!

కొండపి నియోజకవర్గంలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతిపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి సవాల్ విసిరారు. సోమవారం స్థానిక కొండపి రోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి బొమ్మల సెంటర్ వరకు వైసిపి నాయకులు మరుగుదొడ్ల బాధిత లబ్ధిదారులతో కలిసి అశోక్ బాబు చెంబులు చేత పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెంబులతో ఎమ్మెల్యే స్వామి స్వగ్రామం తూర్పునాయుడుపాలెం వెళ్లేందుకు అశోక్ బాబు, వైసీపీ నాయకులు సమాయత్తమవగా అప్రమత్తమైన పోలీసులు అశోక్ బాబును పోలీసు వాహనంలోకి ఎక్కించి రైల్వే గేట్ మీదగా ఇంటికి తరలించడంతో వివాదం సద్దుమణిగింది.

మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-పర్చూరు: మహిళా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకురాలు యార్లగడ్డ తులశమ్మ పేర్కొన్నారు. వీరన్నపాలెంలో జరిగిన టిడిపి సమావేశంలో ఆమె మాట్లాడారు.

'ఉపాధి' కూలీల ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. గతంలో చేసిన పనులకు, మొక్కలు నాటిన పనులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల తెలియజేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌కు అందజేశారు. ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, బొనిగల సుబ్బారావు, మురుగుడు సత్యనారాయణ, శ్రీనివాసరావు, సుబ్బరాజు, సుబ్బారావు, వీరయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు కె.శరత్, సిఐటియు పట్టణ కార్యదర్శి జంగం శామ్యూల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. ప్రజా పరిషత్ సభ్యులకు స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో వారం రోజుల పాటు జరగనున్న శిక్షణా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామ పంచాయతీ చట్టాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శిక్షణా కేంద్రం ప్రధానాచార్యులు శ్రీనివాసరెడ్డి, వివిధ జిల్లాల జడ్పీటీసీలు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఆమంచి

ప్రజాశక్తి-చీరాల

చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో ఉన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి శిలాన్యాస కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ సోమవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చీరాల జడ్పీటీసీ ఆకురాతి పద్మిని, గోలి వెంకటరావు, డేగల సుబ్బారావు, మల్లెల శివ, డేగల నాగేశ్వరావు, కావూరి బలరాంరెడ్డి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసు, మనం నాగేశ్వరరెడ్డి, కౌన్సిలర్ సత్యానందం, డేగల సుబ్బారావు, డేగల శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ బజ్జి బాబు, అడపా సుధాకర్ రెడ్డి, ఉప్పలపాటి అనిల్, రాము, పర్చూరు వైస్ సర్పంచ్ గాదె సురేష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, No: **14445476H**, Rank: **L/HAV (DMT)**, Name: **DHARAMARAO HARIPURAM** presently residing at Main Street, Chintala Poluru Village, Marripadu Post, Meliaputti Mandal, Srikakulam District, Andhra Pradesh, Pin: 532215.
I have changed the name of my Son from **HARIPURAM ARSHITH NATH to HARIPURAM ARSHITH NADH** as per affidavit dated 03-06-2023 before public Notary, Srungavarapukota.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, ADDANKI
E.P N.O 24 / 2017
IN
O.S.NO. 139 / 2011

Between:
M/s Kapil Chits Funds (P) Ltd, Ongole.
Rep by its Asst Manager
...D.H.R / Petitioner
V/s
Ankasala Srinivasulu and Others
...J.D.R'S / Respondents
J.D.R-2 / RESPONDENT NO.-2
Pydda Anjaiah,
S/o. Yogaiah, Hindu, Aged about 42 years, Head Master, M.P.P. Model School, Edara Village, Mundlamuru Mandal, Prakasam Dist.

కోర్టు సమను

పై నెంబరు పిటీషను లో మీ హాజరు నిమిత్తము తేది: 13-06-2023 వాయిదా ఉన్నది. కావున ఆరోజున ఉదయం 10:30 గంటలకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియడల మీ పరోక్షమున సదరు పిటీషను తీర్మానింపబడునని తెలియ జేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులలో)

వాయిదా తేది: 13-06-2023

పంచాంగుల ఉదయభాస్కర్
న్యాయవాది
అద్దంకి

ఒంగోలు 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 65/2021

రావిపాటి చినమాలకొండయ్య,వగైరాలు ...వాదులు
వర్సెస్
రావిపాటి వరమ్మ వగైరాలు .....ప్రతివాదులు

To
D5, రావిపాటి మాలాశ్రీ భార్గవి ,
తండ్రి మాల్యాద్రి, చెన్నిపాడు,
పొన్నలూరు మండలం, అనువారికి ,

వాది పై నెంబర్ న మీ పై దావా చేయగా దావా నోటీసు నిమిత్తం తేది 16.06.2023 న ఉదయం 10:30 కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఒంగోలు ఇట్లు
05.06.2023 **ముదివర్తి రాఘవరావు**
ఏపీ442/1979
పెళ్ళూరి వసుంధర
ఏపీ2163/2010
అడ్వకేట్స్
సీతారాంపురం,ఒంగోలు

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS : 295/2022

Between:-
రాజా లిఖిత్ సిద్ధార్థ being minor Rep. by his next friend guardian father రాజా చరణ్ కుమార్ ...... వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ....ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
H.No.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు. పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 14-06-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పరోక్ష మునందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది :-14-06-2023. ఇట్లు

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

KANIGIRI MUNICIPALITY

Tender Notice Ros.No. 01/2023-24/E1, 1, 01.06.2023

Supply of Disinfect Powder, Line & Conservancy Articles for Maintenance of Sanitation in the Town. (SL No. 01 to 03): 3 Works, Grant :: General Fund 2023-24 : Rs. 2.97 Lakhs

Further details can be seen at Notice Board, O/o Commissioner, Kanigiri Municipality, Kannigini, Prakasam District Andhra Pradesh.
Ph:9440418982

Sd. XXXXXXX
Kanigiri Municipality

టెండరు ప్రకటన
గ్రామ పంచాయితీ కార్యాలయము - రామకృష్ణాపురం
చీరాల మండలం, బాపట్ల జిల్లా.

ఆర్.ఓ.సి. నెం.5/2023 **తేది. 05-07-2023**

బాపట్ల జిల్లా, చీరాల మండలం, రామకృష్ణాపురం గ్రామ పంచాయితీకి 2023-24 సం.నకు ఈ క్రింది తెలిపిన సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు మరియు సామాన్లు సప్లై చేయుటకు తేది. 12-06-2023 మధ్యాహ్నం గం. 1.00ల వరకు స్వీకరించబడును. గ్రామ కార్యదర్శి గారిచే మరియు వారి అనుమతి పొందినవారిచే గ్రామ పంచాయితీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం. 2-00లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును, టెండర్ దారులు టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్ షెడ్యూలు జతపరచవలెను. బెండర్లలో పాల్గొను మనుష్యులు గ్రామ పంచాయితీ పరిధిలో వారు మాత్రమే అయి వుండవలెను. సకాలంలో దాని టెండర్లు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగతా వివరముల కొరకు ఆఫీస్ పని సమయములలో తెలుసుకొనవలెను.

వ.నెం.	టెండర్ వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది. 01-07-2023 నుండి తేది.30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై స్వీపర్లుగా 16 మంది సరఫరా చేయుటకు	1600/-
2.	తేది. 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
3.	తేది. 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై వీధి దీపములను రిపేరు చేయుటకు ఎలక్ట్రీషియన్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
4.	తేది. 01-07-2023 నుండి తేది. 30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై పారిశుద్ధ్య పనులు చేయించుటకు శానిటరీ మేస్త్రీలను ఇద్దరిని సరఫరా చేయుటకు	200/-
5.	తేది. 01-07-2023 నుండి తేది 30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై లైసెన్స్ కలిగిన ట్రాక్టర్ డ్రైవర్ గా ఒక్కరిని సరఫరా చేయుటకు	100/-
6.	తేది. 01-07-2023 నుండి తేది.30-06-2024 వరకు టెండర్ పద్ధతిపై గ్రామ పంచాయితీ నందు ఇంటిపన్నులు వసూలు చేయుటకు బిల్ కలెక్టర్ ఒక్కరు సరఫరా చేయుటకు	100/-
7.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుటకు .	500/-
8.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు పి.డబ్బు, యస్, సామాన్లు, విడిభాగములు సప్లై చేయుటకు	500/-
9.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బందికి అవసరమగు దుస్తులు, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు వగైరాలు సప్లై చేయుటకు	500/-
10.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామాన్లు సప్లై చేయుటకు	200/-
11.	2023-24 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామాన్లు, విడిభాగములు కొత్త యల్.ఇ.డి., సెట్లు వగైరాలు సప్లై చేయుటకు	500/-

నిబంధనలు :
1. పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితీ అధికారి, బాపట్ల జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోనికి వచ్చును. జిల్లా పంచాయితీ అధికారి అమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2. ఏ కారణము చేతనైనా టెండర్లు రద్దు పరుచుటకు అమలుపరుచుటకు పంచాయితీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు.
3. ధరావత్తు వాపసు చేయుటలో ఏలాంటి వడ్డీ చెల్లించబడదు.
4. బిల్లు జాప్యంలో కూడా ఏలాంటి వడ్డీ చెల్లించబడదు.

యం.కిరణ్ కుమార్
పంచాయితీ కార్యదర్శి, రామకృష్ణాపురం
చీరాల (మం), బాపట్ల జిల్లా..

ప్రజాశక్తి
3
మంగళవారం 6 జూన్ 2023

పర్యావరణ పరిరక్షణకు కృషి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సూర్యలంక వద్ద జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మడ అడవుల అభివృద్ధి మత్స్యకారుల జీవితానికి భరోసా అన్నారు. తుఫాను వచ్చినప్పుడు మడ అడవులు తీవ్రతను తగ్గిస్తాయన్నారు. తీరప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి నిధులు ఉన్నాయన్నారు. పర్యావరణానికి హాని లేకుండా ప్రతి ఒక్కరూ జీవనాన్ని కొనసాగించాలన్నారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు సురేష్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కలు పెంచి ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. మొక్కలు నాటి వాటి బాధ్యతను కూడా చేపట్టాలన్నారు. బాపట్ల తీర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి తన వంతు సహకరిస్తామని ఆయన అన్నారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్లలో సూర్యలంక ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. సూర్యలంక ప్రాంతంలో ఎకో టూరిజం ప్రాంతంగా తయారు చేయడానికి డిపిఆర్‌లు తయారు చేయాలని అధికారులను కోరారు. బాపట్లలో అటవీ సంపదను కాపాడుకుంటూ టూరిజంను అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ గుంటూరు రేంజ్ చీఫ్ కంజర్వేటర్ వై శ్రీనివాసులరెడ్డి, భారత్ ప్రభుత్వ అటవీశాఖ ప్రతినిధి బాలాజీ, బాపట్ల జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య, రేపల్లె డివిజనల్ అటవీశాఖ అధికారి శ్రీనివాసరావు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

వేటపాలెం: అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేటపాలెం గ్రామంలో పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంత భారత్ క్యాష్స్ ప్రొడక్ట్స్‌లోని కార్మికులతో పర్యావరణ దినోత్సవం యొక్క విశిష్టతను, పర్యావరణంపై అవగాహన కలగచేస్తు సంఘం అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడారు. మొక్కలను నాటి వాతావరణ సమతౌల్యాన్ని కాపాడి, ఉష్ణోగ్రత తగ్గుదలకు దోహదకారి అయ్యి, ఇందుమూలంగా వర్షాలు మెండుగా కురిసేందుకు, వ్యవసాయం అభివృద్ధి చెందేందుకు దోహదపడే విధంగా ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని కోరారు. భూమి చల్లబడి జల సంపద సమృద్ధిగా ఉండును ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూమిలో త్వరితంగా కలిసిపోయే గుణం కలిగి ఉన్న గుడ్డ సంచులను, మట్టి, జనుము వస్తువులను వాడాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వినియోగించేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మొక్కలను విధిగా పర్యవేక్షించవలసిన బాధ్యత ఉందని చెప్పారు. సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్, గుడుమూటి శేఖర్ బాబు, అశోక్, షేక్ ఖాదర్, వి లక్ష్మణస్వామి, ప్రత్తి కృష్ణ సాయి రఘు, మల్లికార్జున్, పెనుగొండ చరణ్, పూల శ్రీనివాసరావు, రావి మస్తాన్‌రెడ్డి, కార్మికులు అక్కల మస్తానమ్మ, సునీత, బక్క సీతారావమ్మ, షేక్ గుల్జరా, మున్నీ, సిహెచ్ పద్మ, బొగ్గుల జ్యోతి, సుజాత, నాయుడు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మొక్కల పరిరక్షణకు, మొక్కల పెంపకానికి, వాతావరణ పరిరక్షణకు కంకణం కట్టుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో అనంత భారత్ కాష్యు వారు తయారు చేయించిన గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

బాపట్ల రూరల్: ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. చెట్లను పెంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఆయన అభినందించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు. దోమలకు ఆవాస కేంద్రాలైన మురుగు గుంటలు, చెత్తాచెదారం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

219 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-చిన్నగంజాం

అక్రమంగా తరలిస్తున్న 219 బస్తాల రేషన్ బియ్యాన్ని మండలంలోని సంతరావూరు వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే చీరాల నుంచి ఉప్పుగుండూరులోని సాయి కార్తికేయ రైస్ మిల్లుకు రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారం గుంటూరు రీజనల్ విజిలెన్స్ అధికారులకు తెలియడంతో సోమవారం వేకువ జామునే సంబంధిత అధికారులు సంతరావూరు వద్ద మాటు వేసి ఏపి 31టిఎ 2266 నంబర్ గల లారీని తనిఖీ చేశారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 219 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా చీరాలలోని రెండు రేషన్ షాపుల నుంచి ఈ బియ్యాన్ని సరిహద్దు ప్రకాశం జిల్లాలోని ఉప్పుగుండూరు రైస్ మిల్లుకు తరలిస్తున్నట్లు చెప్పారు. దీంతో మరో టీం చీరాల ప్రకాష్ నగర్‌లో, దండుబాట రోడ్‌లో ఉన్న రెండు దుకాణాలను పరిశీలించి నిందితులుగా వారిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు, తహశీల్దారు కే నాగమల్లేశ్వరరావు, ఎస్ఐ రామచంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

219 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

మైనర్లకు ద్విచక్ర వాహనమిస్తే జరిమానా

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే భారీ జరిమానాలు తప్పవని ఇంకొల్లు ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ హెచ్చరించారు. ఇంకొల్లులో మైనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలురు, బాలికలు ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ రోడ్లపై ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీళ్లకు ట్రాఫిక్ రూటులో వాహనాలను నడిపేందుకు అవగాహన లేక, నిబంధనలు తెలియక తికమక పడటం వలన ఎదురుగా వచ్చే వాహనదారులకు అర్థం కాక అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇంకొల్లు మండలంలోని పూసపాడు, ఇంకొల్లు గ్రామంలో మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రులకు వాహనాలు ఇచ్చినట్లు తెలిపారు. అవగాహన లేక వాహనాలు నడపటంవల్ల జరిగే నష్టాల గురించి వారికి అర్థమయ్యే రీతిలో ఇంకొల్లు ఎస్ఐ నాయబ్ రసూల్ అవగాహన కల్పించారు.

రామకృష్ణయ్యకు ఆనంద్‌బాబు పరామర్శ

ప్రజాశక్తి-కొల్లూరు: కొల్లూరు మండలానికి చెందిన మాజీ కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మైనేని మురళీకృష్ణ మామ పరుచూరి నరసింహా రామకష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ తెనాలిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి నక్క ఆనంద్‌బాబు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందజేయాలని డాక్టర్లకు సూచించారు.

ఆమె చనిపోయి ఐదురోజులు

ఆలస్యంగా గుర్తించిన ఇరుగుపొరుగు వారు

ప్రజాశక్తి-నాగులప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులో బస్టాండులో శనక్కాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న సాధు మహాలక్ష్మి(59) చనిపోయి ఐదు రోజులయ్యింది. ఎస్‌టి కాలనీలో తన సొంత ఇంట్లోనే చనిపోయింది. ఆమె భర్త శేషగిరి మూడు సంవత్సరాల క్రితం చనిపోయాడు. ఆమె ఒక్కతే నివాసం ఉంటోంది. దీంతో ఆమె చనిపోయిన విషయం ఎవరూ గమనించలేదు. 1వ వార్డు వాలంటీర్ పెన్షన్ ఇవ్వడానికి వెళ్లగా ఆమె లేకపోవడంతో కరవదిలో ఉన్న ఆమె పెద్దకుమార్తె సుజాతకు వెంటనే ఫోన్ చేయగా ఆమె ఇంటికి వచ్చి చూడగా ఆమె చనిపోయి, కుళ్లిపోయి పురుగులు పట్టి ఉన్నది. ఈ విషయం సామాజిక సేవాకార్త టి శామ్యూల్‌కు కాలనీలో వాసులు నిడుకొండ వెంకట్ ఫోన్ ద్వారా తెలపగా వెంటనే స్పందించిన ఆయన ఆ ప్రదేశాన్ని పరిశీలించి చీరాలలో ఉన్న ఆమె రెండో కుమార్తె రమాదేవికి, పంచాయతీ సర్పంచ్ దేవరకొండ జయమ్మకు, కార్యదర్శి శ్రీరామమూర్తికి సచివాలయం మహిళా పోలీసు రత్నకుమారి, విఆర్‌ఏ దయాకర్, ఏసోబులకు తెలిపారు. దాంతో అధికారులు, పోలీస్ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారించి, సహజ మరణంగా నిర్ధారించడంతో దహన సంస్కారాలు చేశారు. చావంటే ఇంత భయంకరంగా ఉంటుందా అనిపించింది. ముక్కులు పగిలిపోయేంత దుర్గంధంతో ఆ ప్రాంతం నిండిపోయింది. ఆ పరిసరాల కు రావడానికి కూడా ఆ ప్రాంత ప్రజలు భయపడ్డారు. సాహసంతో సామాజిక సేవాకార్యకర్త శామ్యూల్ మానవతా దృక్పథంతో కూతుర్లు కూడా కడు పేదరికంతో ఉండటంతో ఇతరుల వద్ద అప్పు తీసుకొని ఆ దహన సంస్కారాలు పూర్తి చేశారు. దాంతో గ్రామస్తులు, కాలనీవాసులు శామ్యూల్‌ను అభినందించారు.

గన్‌తో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

తుపాకితో కాల్చుకుని ఎస్‌పిఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) కానిస్టేబుల్ ఎం వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని కోర్టుసెంటర్ వద్ద గల యూనియన్ బ్యాంక్ క్యాష్ చెస్ట్ (నగదు నిల్వ చేసే స్థలం) వద్ద సోమవారం జరిగింది. క్యాష్ చెస్ట్ వద్ద ముగ్గురు కానిస్టేబుల్స్ ఒక హెడ్‌కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తుంటారు. ప్రతి మూడు గంటలకు ఒకరు విధి నిర్వహిస్తుంటారు. చీమకుర్తికి చెందిన ఎం వెంకటేశ్వర్లు 2013లో ఎస్‌పిఎఫ్‌కు ఎంపికయ్యాడు. ఒంగోలు యూనియన్ బ్యాంక్ చెస్ట్ వద్ద విధులు నిర్వహిస్తుంటాడు.

అయితే సోమవారం 1 గంట సమయంలో విధుల్లోకి వచ్చాడు. మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో పెద్ద శబ్దం రావడంతో విధుల్లో ఉన్న సిబ్బంది అక్కడకు వెళ్లి చూడటంతో తన విధులు నిర్వహిస్తున్న ఎస్ఎల్ఆర్ (సెల్ఫ్ లోడెడ్ రివాల్వర్)తో తన గడ్డం కింద పెట్టుకుని కాల్చుకుని అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 1 టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. క్లూస్ టీం కుడా అక్కడకు చేరుకుని వేలిముద్రలు సేకరించింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని ఆత్మహత్యకు గల కారణాలు దర్యాప్తులో తేలవచ్చని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 7వార్డులో నివాసం ఉంటున్న బత్తుల సునీల్ తండ్రి ఏడుకొండలు(26) అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ అబ్దుల్ రజాక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని అన్న గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని కుటుంబీకులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో బత్తుల సునీల్ ఆత్మహత్యకు కారణం ఆర్థిక ఇబ్బందులేనని తెలుస్తోంది.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

హత్యాయత్నం కేసును అత్యంత చాకచక్యంగా స్వల్ప వ్యవధిలో ఛేదించిన పోలీసు సిబ్బందిని కనిగిరి డిఎస్‌పి రామరాజు అభినందించారు. సోమవారం కొండపి పోలీసు స్టేషన్‌లో డిఎస్‌పి రామరాజు విలేకర్లతో మాట్లాడారు. మే 27వ తేదీ రాత్రి పెదకండ్లగుంట గ్రామానికి చెందిన చెరుకూరి సురేష్, నరసింహలపై గుర్తు తెలియని వ్యక్తులు హత్య ప్రయత్నం చేశారన్నారు. వెంటనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అప్పటి నుంచి కొండపి సర్కిల్, కొండపి పోలీసు స్టేషన్ సిబ్బంది రెండు టీమ్‌లుగా ఏర్పడి కేసుపై దర్యాప్తు చేశామన్నారు. సురేష్‌పై హత్యాయత్నం చేసిన 4గురు వ్యక్తులని గుర్తించి జూన్ 4వ తేదీ సాయంత్రం కొండపి మండలం పెదకండ్లగుంట గ్రామానికి చెందిన బోయపాటి నరసింహం, బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం అడివిపాలెం గ్రామానికి చెందిన దేవినేని వేణు, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం, అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన చీదరబోయిన పూర్ణచంద్రరావు, పల్నాడు జిల్లా, ఎక్కుర్తి గ్రామానికి చెందిన మునగాల అంకమ్మరావు అను నలుగురు ముద్దాయిలను కొండపి-టంగుటూరు రోడ్డులోగల గురుకుల పాఠశాల సమీపంలో ద్విచక్రవాహనంపై వెళుతుండగా పట్టుకున్నారు. పెదకండ్లగుంట గ్రామానికి చెందిన బోయపాటి నరసింహారావుకు, చేరుకూరి సురేష్‌లకు ఎరువుల దిబ్బ పోసుకొనే స్థలం విషయంలో 2019 సంవత్సరంలో గొడవలు జరగగా రెండు వర్గాలపై కొండపి పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇరువర్గాలు కోర్టులకు హాజరవుతున్నట్లు ఈ క్రమంలో ముద్దాయి బోయపాటి నరసింహారావు బంధువు అయిన దేవినేని వేణుతో చేరుకూరి సురేష్ తక్కువ చేసి మాట్లాడి అవహేళన చేస్తూ మా ప్రతి కార్యక్రమానికి అడ్డువస్తున్నాడని, ఎలాగైనా సురేష్‌ని చంపాలని దేవినేని వేణుకు బోయపాటి నరసింహారావు చెప్పాడు. మే 27వ తేది రాత్రి సురేష్‌ను చంపేందుకు నిర్ణయించుకొని రాత్రి 10.50 గంటలకు 4గురు ముద్దాయిలు జాళ్లపాలెం రూటులోని కోళ్లఫారం వద్ద మాటు వేసి ఫిర్యాదిని జమాయిల్ కర్రలతో కొట్టి, చనిపోయినాడనుకొని ముద్దాయిలు అక్కడ నుంచి వెళ్లిపోయారు. వెంటనే అటువైపు వెళుతున్న స్థానికులు చూసి కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడ నుండి ఒంగోలు రిమ్స్‌కు తీసుకొని పోయారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును స్వల్ప వ్యవధిలోనే ఛేదించిన సిఐ పాండురంగరావు, ఎస్ఐ వై.వి రమణయ్య, ఏఎస్ఐ ఎస్‌కే జిలాని బాషా, హెడ్ కానిస్టేబుల్ బి రమేష్, పిసి అనిల్ బాబు, రవిలను కనిగిరి డిఎస్‌పి పి రామారాజు అభినందించారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-మద్దిపాడు

బైక్ పై వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటర్‌లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జె పంగులూరు మండలం కొండమంజులూరుకు చెందిన ఎస్ కిషోర్(40) వృత్తిరీత్యా బ్యాంకుల ద్వారా హౌసింగ్ లోనులు ఇపిస్తూ ఉంటాడు. ఈ క్రమంలో నాగులుప్పలపాడు రోడ్డు మార్గం నుంచి వస్తూ గ్రోత్ సెంటర్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో హర్యానాకు చెందిన లారీ కిషోర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి జల జీవన్ మిషన్ పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జల జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయగలిగితే గ్రామాలలో శాశ్వతంగా మంచినీళ్ల సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ చెప్పారు. డివిజన్, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే పనుల్లో పురోగతి లేకుండా పోయిందన్నారు. బాపట్ల జిల్లాలో రూ.కోట్ల మేర పనులు జరిగినప్పటికీ బిల్లులు సమర్పించడంలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లిప్తతను ఆయన నిలదీశారు. నిధుల కొరత లేకపోయినప్పటికీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకపోతే పురోగతి ఎలా సాధిస్తారంటూ మందలించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.22 కోట్ల విలువైన పనులు

ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష జరుపుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

జరిగాయన్నారు. రూ.9 కోట్ల పనులకు ఇంతవరకు బిల్లులు సమర్పించకపోవడంపై అధికారులను నిలదీశారు. పనులు జరిగినప్పటికీ బిల్లులు ఎందుకు చేయలేదంటూ మండలాల వారీగా అధికారులతో సమీక్షించారు. గ్రామాలలో పనులు జరిగినంత మేరకు ఆ పనులకు సంబంధించిన బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రామాలలో తాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కోరారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో రూ.7.78 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా కేవలం 25శాతం పనులు జరగడం ఏమిటని ప్రశ్నించారు. రెండు నెలలలో ఒప్పంద గడువు ముగియనున్నప్పటికీ 75శాతం పనులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.1.20 కోట్ల పనులకు బిల్లులు చేయకపోవడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి పనులు చేపట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బెనహర్, డీపీఓ రమేష్, కార్య నిర్వాహక ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, ఏఇలు పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

దేశానికి గౌరవ ప్రతిష్టలు పెంచే మహిళా రెజ్లర్లను వేధింపులకు గురి చేసిన భారత రెజ్లింగ్ మాజీ చీఫ్, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ కరీముల్లా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొద్ది రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో రెజ్లర్లు వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దేశానికి బంగారు పతకాలు సాధించిన మహిళా క్రీడాకారుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం అమానుషమన్నారు. దేశభక్తితో మహిళా రెజ్లర్లు ఎంతో శ్రమించి భారతదేశ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారని వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించి రెజ్లర్లకు న్యాయం జరిగేలా చూడాలని కరిముల్లా డిమాండ్ చేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఫుడ్ సైన్స్ విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పర్యావరణ పరిరక్షణతోనే మానవుని మనుగడ భవిష్యత్తు ఉందని బాపట్ల ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ వై రాధ అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం బాపట్ల ఫుడ్ సైన్స్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పరిసరాలను ఆరోగ్యకరమైన పచ్చగా సంతోషంగా జీవించే ప్రదేశంగా మార్చడానికి సానుకూల మార్పు తీసుకురావడానికి చేతులు కలుపుదామని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దామన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ విమల బీర మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని రక్షించి దానిని ప్రేమిస్తే అది 100 రెట్లు మనకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తిరిగి ఇస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు యువత పనిచేయాలని చెప్పారు. కళాశాల విద్యార్థులు కళాశాల నుంచి గడియార స్తంభం వరకు పర్యావరణ ప్రాముఖ్యతను పరిరక్షణను తెలుపుతూ ర్యాలీ చేపట్టారు. కళాశాల ఫిజికల్ ట్రైనర్ ఫణీంద్ర, బోధన సిబ్బంది నిఖిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూ'లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తదితరులు

హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చా రని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మార్కాపురం మున్సిపాలిటీ లోని 11వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, చేతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ ఎం ఉత్తంకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఇంటింటా తిరిగారు. జనంతో మాట్లాడారు. పథకా లు అందుతున్న తీరును తెలుసుకున్నారు. వార్డుల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు.

మానవ మనుగడకు మొక్కలే ప్రాణవాయువు

ప్రజాశక్తి-చీరాల

చీరాల కోర్టు భవన సముదాయంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి షేక్ నవాజ్‌నాజ్ చేతుల మీదగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది కలిసి కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు.

వెంకటేశ్వరరావుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

సిపిఎం మాజీ నాయకులు ముమ్మలనేని సంస్మరణ సభ

ప్రజాశక్తి-రేపల్లె

సిపిఎం మాజీ నాయకులు ముమ్మలనేని వెంకటేశ్వరరావు సంస్మరణ సభ పట్టణంలోని ఏంపిప హాల్‌లో సోమవారం జరిగింది. సంస్మరణ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, మాజీ శాసనసభ్యులు ముమ్మలనేని వెంకటసుబ్బయ్య, జెఎల్‌టి కాలేజ్ అధినేత షరీఫ్, సీపీఎం సీనియర్ నాయకులు బిఎల్‌కె ప్రసాద్ పాల్గొని నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులు కుమారుడు ఎం శ్రీనివాసరావు, కోడలు లక్ష్మి శివపార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ వెంకటేశ్వరరావు రేపల్లె నియోజకవర్గ సీపీఎం మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణతో మంచి సంబంధాలు కలిగి ఉండి నిత్యం రేపల్లె నియోజకవర్గంలో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తూ ఉండేవారని అన్నారు. చాలా ఉత్సాహంగా కొరటాలతో పాటు ప్రజా ఉద్యమాల్లో ఉండేవారని అన్నారు. వ్యక్తిగతంగా ఆయన మంచి క్రీడాకారుడని, ఆటలపైన ఎక్కువ ఆసక్తితో ఉండేవారని అన్నారు. అప్పట్లో బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర క్రీడాకారుడుగా కూడా గుర్తింపు పొందాడని అన్నారు.

గ్రామాభివృద్ధిలో రాఘవయ్యది కీలకపాత్ర

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఉప్పుగుండూరు పాలకేంద్రం అధ్యక్షులు భక్తయ్య విజ్ఞాన కేంద్రం సభ్యుడు మాగులూరి రాఘవయ్య గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని మాజీ శాసనసభ్యులు ఈదర హరిబాబు, పాలపర్తి డేవిడ్ రాజు అన్నారు. సోమవారం రాఘవయ్య దశదిశకర్మ సందర్భంగా సంతాపసభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం మండల కార్యదర్శి టి శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రాఘవయ్యతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. తమ గెలుపునకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన పలు పదవులు చేపట్టినప్పటికీ ఏ పనిలో రాజీపడకుండా ప్రతి పదవికి తగు న్యాయం చేశారన్నారు. గ్రామంలో ఏ అభివృద్ధి పని జరిగినా ఆయన పాత్ర కీలకంగా ఉండేదన్నారు. ఆ విధంగా గ్రామంలో మంచి గుర్తింపు పొందారన్నారు. రాఘవయ్య అందరివాడుగా మెలిగారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా సమన్వయంతో పరిష్కరించేవాడు. పార్టీలకతీతంగా ఎంతటి సమస్యనైన ముక్కుసూటిగా ప్రశ్నించే వారు. ఏదిఏమైనా ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని అన్నారు. ఈ సభలో పలువురు వక్తలు రాఘవయ్యతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలుత రాఘవయ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోగినేని ఆంజనేయులు, గుమ్మడి సాయిబాబా, మాజీ ఎంపిపి వీరయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్, కనగాల శ్రీను, కె సెల్వం, జాన్సన్ ప్రేమ్‌చంద్, పాలకేంద్రం మాజీ డైరెక్టర్లు బాచిన నాగేశ్వరరావు, చుండూరి నాగేశ్వరరావు, బెల్లం శ్రీను, నల్లూరి భాస్కర్, సిపిఎం నాయకులు జి బసవపున్నయ్య, కాంట్రాక్టరు లక్ష్మీనారాయణ, సొసైటీ చైర్ పర్సన్ యు శ్రీనివాస ప్రసాదు, హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ కె విజయకుమార్, సామాజిక సేవా కార్యకర్త టి శామ్యూల్, బెల్లం బాబూరావు, స్వర్ణ కృష్ణమూర్తి, గుమ్మడి బాబూరావు, పెంట్యాల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కఠోర శ్రమతోనే ఉత్తమ ఫలితాలు: ఎస్పీ

స్టేట్ తైక్వాండోలో ప్రతిభ కనబరచిన చీరాల విద్యార్థులను అభినందించిన ఎస్పీ

ప్రజాశక్తి-చీరాల

ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కఠోర శ్రమ ఎంతో అవసరమని, తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని, నిర్దేశించు కున్న లక్ష్యాలను సాధించడానికి అనునిత్యం, అంకితభావంతో సాధన చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో హంటర్ తైక్వాండో అకాడమీ విద్యార్థులకు జిల్లా ఎస్పీ మెడల్స్ అందజేశారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలో జరిగిన మూడో ఏపి స్టేట్ తైక్వాండో సబ్-జూనియర్ అండ్ క్యాడెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ 2023లో బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని హంటర్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు రెండు స్వర్ణ పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలను సాధించారన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన వారిని అభినందించి పతకాలను అందజేశారు. అనంతరం

తైక్వాండో విజేతలను అభినందిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తైక్వాండోలో పతకాలు సాధించడం అంత సులువైనది కాదని, విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి అనునిత్యం, అంకితభావంతో సాధన చేయాలని అన్నారు. రాబోయే రోజులలో కూడా ఇదేవిధంగా అద్భుతమైన ప్రతిభ కనబరిచి దేశ ప్రతిష్టను పెంచే విధంగా ప్రదర్శన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హంటర్ తైక్వాండో అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు పి సుబ్రహ్మణ్యం, ఎం సురేష్, జి శాంతి వరప్రసాద్, పతకాల విజేతలు పాల్గొన్నారు.

విద్యతోనే నూతన సమాజ నిర్మాణం

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ ఖాసిం

ప్రజాశక్తి-చీరాల

విద్యా మేధస్సుతో నూతన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఆ దిశగా విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ మంచి ఉద్యోగ భవిష్యత్తులో ముందుకు సాగాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ కాశిం అన్నారు. ఆదివారం మండలంలోని విజయనగర కాలనీ చర్చి ఆవరణలో విద్య, ఉద్యోగ ఆలోచన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ కాసిం, చీరాల డిఎస్పి ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కారంచేడు రుద్ర క్షేత్రం వద్ద కాలనీ పెద్దలతో కలిసి ప్రొఫెసర్ కాసిం నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు మాట్లాడారు. దేశంలో నేటికీ దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. చట్టాలను నీరుగారుస్తూ పెత్తందారులు దళితులపై నేటికీ వివక్ష చూపిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్ననాటి నుంచే చెడు అలవాట్లకు లోను కాకుండా వారికి విద్య పట్ల ఆసక్తి కలిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారిని విద్యారంగంలో ముందుకు సాగేలా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఎంతో ఉందని అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష

అభినందన సభలో ఒంటరి ప్రవళికను సత్కరిస్తున్న ప్రొఫెసర్ కాసిం, డిఎస్పీ ప్రసాద్

ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పేద కుటుంబానికి చెందిన విజయనగర కాలనీ విద్యార్థిని ఒంటరి ప్రవళిక 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించటం అభినందనీయమ న్నారు. అదేవిధంగా ఇంటర్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను తేళ్ల షైనీ 955 మార్కులు సాధించడం హర్షనీయం అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఇద్దరిని ప్రోత్సాహ బహుమతులతో సత్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో విజయనగరం కాలనీ చెందిన పలువురు ఉద్యోగాలు సాధించిన వారిని, సచివాలయ ఉద్యోగులను, పలువురు విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు తేళ్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశం బహుజన సమాజ్ పార్టీ నాయకులు భగత్ సింగ్, దుడ్డు భాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు మున్నంగి నాగరాజు, లక్ష్మీ నరసయ్య, పలువురు పాల్గొన్నారు.

సైకోను సాగనంపేందుకు పనిచేయాలి

టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న సైకో ను సాగనంపేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గుదూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఆది వారం రాత్రి మండలంలోని వాగుమడుగులో పోలేరమ్మ తిరునాల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమ ప్రాంతం పట్ల సిఎం జగన్ సవతితల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. వెలుగొండ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేస్తానని నాగేళ్ళు పూర్తయినా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయక పోవడం దుర్మార్గమన్నారు. మార్కాపురం కేంద్రాన్ని వెనుకబడిన మార్కాపురం కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడం, ఈ ప్రజలను మోసగించాలని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పాదిలి టిడిపి కన్వీనర్


మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ఓబుల్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబూరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మండల టిడిపి మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహం, గొట్లగట్టు సర్పంచి పెరికె బూన్, వెలుగొండ ఆలయ మాజీ ఛైర్మన్ కుందురు కాశిరెడ్డి, నాయకులు బాపాపతినాయుడు, సొంతం సుబ్బారెడ్డి, బద్దిగం వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎంపిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ప్రజాశక్తి-దరిశి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని దరిశి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వైవి సుబ్బయ్య అన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కెవికె సమన్వయకర్త డాక్టరు ఎన్‌వివిఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ఎఎంసి ఛైర్మన్ వైవి సుబ్బయ్య మాట్లాడుతూ రాబోయే తరాలకు బావిభారత పౌరులు విద్యా ర్థులేనని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగావ్యవసాయ కళాశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై క్విజ్, చిత్రలేఖనం, వృక్తపోటీలు నిర్వహించి

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎఎంసి ఛైర్మన్

గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ జన కేంద్రం జిల్లా అధికారి కమల్‌సా, ఎఆర్ఎస్ శాస్త్రవేత్త రాజేష్‌చౌదరి, కెవికె శాస్త్రవేత్తలు డాక్టరు ఎన్ ఉష, వెంకటేశ్వరరెడ్డి, మానస, కాశీవిశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కొండపి

చిన్నారులు సృజనాత్మకతతో వేసిన చిత్రాల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగిందని కొండపి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం వేసవి శిక్షణ తరగతులు ముగింపు సభలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సెలవులను సద్వినియోగం చేసుకొని చక్కని చేతి వ్రాత, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలను నేర్చుకున్న చిన్నారులను అభినందించారు. నిర్వాహకులు మరియు కోర్సు డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్ చేసిన మ్యాజిక్ వెనుక లాజిక్ అనే అంశాలు చిన్నారుల్లో సైన్స్ పట్ల ఉత్సాహాన్ని నింపిందన్నారు. స్పోకెన్ ఇంగ్లీషు నేర్పిన దైవ

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కృప, తెనాలీలుకు తెలుగు పద్యాలు నేర్పిన శింగారావు,హిందీ అంటే భయమెందుకు అంటూ సులభంగా హిందీ నేర్పిన అహ్మద్ బాషాను చిన్నారుల తల్లిదండ్రులు కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దరిశి ఎడిఎగా బాలాజీనాయక్

ప్రజాశక్తి-దరిశి

దరిశి వ్యవసాయ సబ్‌డివిజన్ నూతన వ్యవసాయ సంచాలకులుగా కె. బాలాజీనాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దరిశిలో ఇన్‌చార్జి ఎడిఎగా పనిచేస్తున్న నిర్మలాదేవి పుల్లలచెరువుకు బదిలీకాగా నెల్లూరు జిల్లా ఆత్మకూరులో పనిచేస్తున్న ఎడిఎ కె బాలాజీనాయక్ దరిశిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారులు బాలక్రిష్ణనాయక్, జైలుద్దీన్, ప్రసన్నరంగలక్ష్మి, లక్ష్మీనారాయణ, ప్రసాద్ సిబ్బంది ఆయనకు బొకేలతో స్వాగతం పలికారు.

తహశీల్దారుగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-దరిశి

దరిశి నూతన తహశీల్దారుగా కె. వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దొనకొండలో పనిచేస్తున్న తహశీల్దారు దరిశికి బదిలీ కావడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె. వెంకటేశ్వర్లును డిటి ఎ రవిశంకర్, ఆర్ఐ నరసింహారావు, ప్రసన్న, విఆర్ఒలు శ్రీనివాసరావు, మురళి, పద్మ తదితరులు బొకేలతో స్వాగతం పలికారు అనంతరం అర్జీలు స్వీకరించారు.

శ్రావణ్‌కుమార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-దరిశి

దరిశి తహశీల్దారుగా 9 నెలలకు పైగా పనిచేసిన శ్రావణ్‌కుమార్ బదిలీ పై కంభం వెళ్లడంతో ఆయనకు ఆదివారం రాత్రి విఆర్ఒలు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ అవకాశం ఉంటే మరలా దరిశికి వస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఎంసి ఛైర్మన్ వైవి సుబ్బయ్య, నగరపంచాయితీ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, ఎస్ఐ రామక్రిష్ణ, డిటి రవిశంకర్, రాష్ట్ర కార్పోరేషన్ డైరక్టరు కుమ్మిత అంజిరెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ వెన్నపూస వెంకటరెడ్డి, సర్వేయర్ కోటరాజు, డిఎఒ మంజునాథ్, పలువురు ప్రముఖులు ఘనంగా శాలువాలతో సన్మానించిన వారిలో ఉన్నారు.

వెంకటేశ్వర్లుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

మండ్లా వెంకటేశ్వర్లుకు నివాళి

ప్రజాశక్తి-పామూరు

నిరుపేదల పక్షపాతి, చిలకపాడు సొసైటీ అధ్యక్షుడిగా చివర వరకు పేదల పక్షాన నిలబడి.. సిపిఎం అభివృద్ధికి కృషి చేసిన మండ్లా వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సభ పప్పు వెంకోబురావు మీటింగ్ హాల్ నం దు జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం విఠల్‌రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.మాల్యాద్రి, సిహెచ్ వెంకటేశ్వర్లు, మాధవ, కష్ణ, నాయబా, సుభాని, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరిస్తా..

ఎంపిడివో యం.వి రమణమూర్తి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే అదికారుల చేత పరిష్కరిస్తానని నూ తన ఎంపిడివో యం.వి రమణమూర్తి తెలి పారు. సోమవారం నాడు మండల అబివృద్ధి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మా ట్లాడారు. జాతీయ ఉపాధి హామి పథకంలో ఎటువంటి అవినీతి జరిగినా వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.209

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రం నందు సోమవారం నాడు గరిష్ఠ ధర కిలో రూ.209 పలికిందని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అయ్యపరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకండ్లగుంట గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 847 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 747 బేళ్ల కొనుగోలు చేయగా మిగిలిన 100 వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. వాటిలో అత్యధిక ధరరూ.209, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.202.15 పలికిందన్నారు.

తారా ఒలంపిక్‌కు

దరిశి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-దరిశి

దరిశి విద్యార్థి వేల్పుల విజయకుమార్ జాతీయస్థాయిలో తారా ఒలంపిక్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పిజిఎన్ తాలూకా క్లబ్ ప్రతినిధులు విద్యార్థికి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మోహన్‌రెడ్డి, సందిరెడ్డి వెంకటరెడ్డి, వాసుదేవరెడ్డి, జీవరత్నం, రత్తయ్య పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-మార్కాపురం

పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవ గాహన పెంచుకోవా లని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా క్రిష్ణ చైతన్య కోరారు. స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం 'ప్రపంచ పర్యావరణ దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడతారే తప్ప ఆచరణలో చూపడం లేదన్నారు. పర్యావరణం రక్షించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని,ఆ మార్గాలలో ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, తక్కువగా మాంసాహారాన్ని తినడం,

మాట్లాడుతున్న డాక్టర్ అన్నా క్రిష్ణ చైతన్య

ముఖ్యంగా మొక్కలు నాటడం ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటే మనం పర్యావరణం రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పివి అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కె.రాముడు, కె కిషోర్ బాబు, బి రాజు, పి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

2024లో సిఎంగా మళ్లీ జగనే..

శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

2024 ఎన్నికల్లో మరోసారి సిఎంగా జగన్మోహన్‌రెడ్డేగా సిఎంగా అధిక సీట్లతో వస్తారని శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని వాగుమడుగులో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రజలపై ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల వైసిపే అధిక సీట్ల మెజారిటీతో గెలుపొందుతుంద న్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను 95శాతంపైగా అమలు చేశారని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సాయం చేసిన వారు సహకరించి జగన్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంభం

మాట్లాడుతున్న శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, సూరవరపు పెద్దవెంకటరెడ్డి, బరిగె బాలయ్య, ఎంపిటిసి కోటయ్య, సిరుగూరి కోటేశ్వరావు, పాలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి రామనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి

జాతీయ అధ్యక్షులు యనమల

ప్రజాశక్తి-కొండపి

బిసిలకు జనగణలో కులగణన చేయాలని, 56 శాతంగా ఉన్న బిసిలకు కనీసం 50 శాతం సీట్లు కేటాయించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేయడం జరిగిందని బిసి జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నాడు కొండపిలోని సురేష్ కోత మిషన్ దగ్గర బిసిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ జాతీయ బిసి ప్రజాచైతన్య వేదిక ఆధ్వర్యంలో కొండపి మండలంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజక వర్గ కమిటి మెంబర్స్ నియామక పత్రాలు అందచేయడం జరిగిందన్నారు రెండు తెలుగు రాష్ట్రాలలో బిసిలకు 50 శాతం సీట్లు కేటాయించాలని లేనిచో అన్ని నియోజకవర్గంలో బిసిలను నిలబెట్టి బిసిల సత్తా

మాట్లాడుతున్న యనమల శ్రీనివాసరావు

చాటుతామన్నారు. కేంద్ర రాష్ట్రాలలో బిసిలు 40 శాతం మంది ఉన్నారని తేల్చడం జరిగిందని కనీసం 40 శాతం సీట్లు అయిన ఖచ్చితంగా అమలు చేయాలని రెండు రాష్ట్రాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్య క్షులు టి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె.సోమ య్య, నియోజకవర్గ అధ్యక్షులు టి.ముసలయ్య, ఉపాధ్యక్షులు బి.వి ప్రసాద్, ఇగ్జిక్యూటివ్ అదికారి యం.వి సురేష్, మండల అధ్యక్షులు గుంజి హరి, రవీంద్ర పాల్గొన్నారు.

'నారాయణస్వామి' ఆదాయం రూ.2.99 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ 2,99,311 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్టు అమ్మకం ద్వారా రూ 1,12,760, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వాహణకు విరాళం రూ 1,02,833, స్వామి వారి లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ 40,970, మహాప్రాకారం నిర్మాణమునకు దాతలు ఇచ్చిన వి రాళాలు రూ 15,116, ఇతర విరాళాలు రూ 27,632 వచ్చినట్లు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-కనిగిరి

మొక్క నాటుతున్న ఉగ్ర

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమారి చెంచిరెడ్డి పాల్గొన్నారు.

11న మండువశ్రీ స్మారక కవి సమ్మేళనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా సాహిత్య చరిత్రలో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న వ్యక్తి ప్రముఖ వైద్యులు మండువ నరసింహారావు అని, ఈ నెల 11న సాయంత్రం ఆరు గంటలకు కమలా నర్సింగ్ హోమ్ ఆవరణలో 'మండువశ్రీ స్మారక కవిసమ్మేళనం' జరుగుతుందని నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసభకు ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథులుగా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ల అరుణ, కళామిత్రమండలి(తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు పాల్గొంటారని పేర్కొన్నారు. పదిహేను మంది కవులు తమ కవితలతో నరసింహారావుకు కవితానీరాజనం పలుకుతారని వివరించారు.

అతిసారా పట్ల జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ మానస

ప్రజాశక్తి-మద్దిపాడు

అతిసారా పట్ల జాగ్రత్తగా ఉండాలని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మానస అన్నారు. మండలంలోని వెల్లంపల్లిలో అతిసారా నియంత్రణ పక్షోత్సవాలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ లలితమ్మ, పిహెచ్ఎన్ రంజితకుమారి, ఎంపీహెచ్ఈవో వెంకారెడ్డి, ఎంపిహెచ్ఎస్ నాగేశ్వరరావు, బాలకోటయ్య, వెల్లంపల్లి సర్పంచ్ అనిల్, వెల్లంపల్లి గ్రామ సచివాలయం సెక్రటరీ మాధవి, వెల్లంపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ ఏఎన్ఎం శ్రీదేవి, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

'స్పందన'కు అధికారుల గైర్హాజరు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో చేపట్టిన స్పందన కార్యక్రమానికి డిప్యూటీ తాసిల్దార్ మాధవరావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ మాత్రమే హాజరుకాగా మిగిలిన శాఖల మండల స్థాయి అధికారులు గైర్హాజరు అయ్యారు. ప్రతి సోమవారం కూడా ఇలాగే జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం

జడ్జి భరత్‌చంద్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి జూనియర్ సివిల్ కోర్టులో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్జి కె.భరత్‌చంద్ర సోమవారం మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఉద్యమంలా పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిచ్చయ్య, బాలనారాయణ, గుడ్‌హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తర్లుపాడు ఏవోగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిగా టి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన జెడి కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ.. బదిలీపై తర్లుపాడు వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ఉపాధి హామీని రక్షించుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-మద్దిపాడు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తోందని, దానిని మనం అందరం కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బసవన్నపాలెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి హామీకి బడ్జెట్లో

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

కోతలు పెడుతున్నాడన్నారు. గతంలో సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారని, ఇప్పుడు అవి అమలు కావడం లేదని అన్నారు. అనంతరం ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొంగల చిన్న, కందుల దానయ్య, నవమ్మ, దానియేలు, పరిశుద్ధ రావు పాల్గొన్నారు.

పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని మార్కెట్ యార్డులో పసుపు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ ఎంపీపీ బండారి నోవెల్, ఏఓ యేరువ విజయభాస్కర్‌రెడ్డి, రామాపురం సహకార సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో 'అన్నా'

గిద్దలూరు రూరల్: గిద్దలూరు మండలం, తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అష్టోత్తర శత, శివలింగ, ఆంజనేయ, నాగదేవత, గణపతి, నవగ్రహ, అంకాలమ్మ, పోతురాజు, నందీశ్వర, నారాయణ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ,శిఖర, కళశ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వేర్వేరు సమయాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఇద్దరికీ ఘన స్వాగతం పలికి.. ఘనంగా సన్మానించారు. ఆలయంలో ఎమ్మెల్యే అన్నా, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఎద్ల బండలాగుడు పోటీలను అశోక్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.జలు కూడా స్పందన పట్ల ఆసక్తి చూపించడం లేదు. దీంతో సోమవారం నిర్వహించిన స్పందనకు ప్రజల నుంచి ఒక్క అర్జీ కూడా రాలేదు.

శనగల వెంకటనరసమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-పొదిలి

తల్లిగా కుటుంబబాధ్యతలు నిర్వహిస్తూ పిల్లల ఉన్నతికి వెంకట నరసమ్మ చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం మండలంలోని జువ్వలేరు గ్రామంలో సీనియర్ నాయకులు శనగల వెంకటేశ్వర్వరరెడ్డి మాతృమూర్తి శనగల వెంకట నరసమ్మ సంతాప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ఒక మహిళగా కుటుంబాన్ని పరిపూర్ణ స్థాయిలో తీర్చిదిద్దడం వెంకట నరసమ్మ సఫలీకృతులయ్యారన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కర్ణాటక చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు కంభం

శనగల వెంకటనరసమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీ ఏఎంసీ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎన్.వి.బ్రహ్మం, జర్నలిస్టులు మీసాల రామకృష్ణ, జనవిజ్ఞానవేదిక రాజు, బత్తుల మునసారెడ్డి, పాలపర్తి బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, అబ్బూరి లక్ష్మీనారాయణ, వేమూరి సుబ్బారావు, కామని సుబ్బారావు, దశరథరామిరెడ్డి, తాళ్లూరు జడ్‌పిటిసి వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎఇలు శ్రీకాంత్, నారాయణస్వామి, కిరణ్ కుమార్, హౌసింగ్ డిఇ పవన్ కుమార్, డాక్టర్ కోట మాలకొండారెడ్డి, డాక్టర్ బద్దిరెడ్డి, వైఎస్ఆర్ రాష్ట్ర నాయకులు ఐవి సుబ్బారెడ్డి, శనగల వెంకటేశ్వర్వరరెడ్డి, జువ్వలేరు, మల్లవరం సర్పంచ్‌లు శనగల సుధాకర్‌రెడ్డి, ఆర్.సుబ్బయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి..చెట్లుగా పెంచాలి..

శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి మానవాళికి ఆక్సిజన్ అందించే విధంగా కృషి చేయాలని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ఎన్ఎస్ నగర్‌లో సత్యసాయి ట్రస్ట్ ప్రాంగణం నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్, శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పాల్గొని మట్లాడారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ శీలం

మొక్క నాటుతున్న డాక్టర్ కనకదుర్గ

రామకష్టారెడ్డి, గ్రంధి వెంకటసుబ్బయ్య, గోపాలుని ప్రసన్న, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, రూపేష్ పాల్గొన్నారు.

జరుగుమల్లి ఎంపిడిఒగా జలజాక్షి

ప్రజాశక్తి-జరుగుమల్లి


జలజాక్షి

జరుగుమల్లి ఎంపిడిఒగా కె.జలజాక్షి సోమవారం తమ విధులలో చేరారు. ఈమె నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలంలో ఈఓపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ.. ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. నూతన ఎంపిడిఒకి పుష్పగుచ్ఛం ఇచ్చి.. ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సుధీర్, జరుగుమల్లి కార్యదర్శి రామ్మోహనరావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పోలేరమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి-జరుగుమల్లి

విద్యుత్ ప్రభ

మండలంలోని కామేపల్లి గ్రామంలో శ్రీ పోలేరమ్మ వార్షిక తిరునాళ్ల అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. తిరునాళ్ల సందర్భంగా గ్రామం లోని వీధులలో అమ్మవారి గ్రామోత్సవ ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. తిరునాళ్లలో భాగంగా సోమవారం మూడు విద్యుత్ ప్రభలు కట్టి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా శ్రీపోలేరమ్మ దేవాలయం విద్యుత్‌దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి రావెళ్ళ శివశంకర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రభుత్వ కళాశాలలోనే చేరాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

పదో తరగతి పాసైన విద్యార్థులు అదరూ ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్-2 కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ చలపతిరావు కోరారు. మండలంలోని శీలంవారిపల్లిలోని కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్‌లను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయుడు సజ్జల వెంకటేశ్వర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

తర్లుపాడు డీటీగా ఇబ్రహీంఖలీల్

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండల డిప్యూటీ తహశీల్దార్‌గా షేక్.ఇబ్రహీంఖలీల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కొమరోలులో విధులు నిర్వహిస్తూ బదిలీపై తర్లుపాడు డిటిగా బాధ్యతలు నిర్వహించారు.

పర్యావరణ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మరియు ఎఫర్ట్ సంస్థ సమ్మేళనంతో తర్లుపాడు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గ్రామస్తులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామమంతా కలిసి కట్టుగా అర ఎకరం పొలంలో 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రకాశం జిల్లా అధికారి బాబురావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ ఐడి జెవి.మోహన్‌రావు, పి.సునీత, పి.శ్రీకాంత్‌రెడ్డి, కె.విజయకుమారి, ఎం.ప్రత్యూష, గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, తర్లుపాడు ఎపిజిబి మేనేజర్ రామకష్ణ, పిసి జగీషా, ఆర్‌డబ్ల్యుఎస్ నారాయణరెడ్డి, శివ, జగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లలను తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-బాపట్ల

ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లోని వారు విద్యను పరమావధిగా భావించి వారి పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండేలాగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలని బాపట్ల జిల్లా ఎస్‌సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గుడె రాజారావు కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన బాపట్లలోని రాజీవ్ గాంధీ కాలనీలో చెత్త ఏరుకునే కుటుంబాల బాల బాలికల విద్య కోసం విద్యాచైతన్య ప్రచార ఉద్యమ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రచార ఉద్యమంలో భాగంగా కాలనీలో బాపట్ల జిల్లా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దారా బాబురావు చేతుల మీదుగా అవుట్ డోర్ లెర్నింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లోని పిల్లలు విద్యాపరంగా ఎదగాలని, డ్రాప్ అవుట్ కాకుండా పిల్లలను గుర్తించి వారు విద్యకు దూరం కాకుండా

విద్యార్థులకు ఆట వస్తువులు, పలకలు అందజేస్తున్న దృశ్యం

ప్రత్యేకంగా లెర్నింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు డిబిఆర్‌సి సంస్థను అభినందించారు. బాపట్ల జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ చైర్మన్ దేవరపల్లి డేవిడ్‌రాజు మాట్లాడుతూ డిబిఆర్సి లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అణగారిన పిల్లల విద్య అభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్నాయన్నారు. డిబిఆర్సి రీజనల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దళిత బహుజన కుటుంబాలలోని పిల్లల విద్య తోడ్పాటుకు ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ఈ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల సిటీ కో ఆర్డినేటర్ కె సరోజిని మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు చదువుకు దూరం అవుతుండగా సంక్షేమానికి ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తున్న వాటిని వినియోగించుకోకుండా చాలామంది చదువుకు దూరం అవుతున్నారని తెలియజేశారు. ఇలాంటి అవుట్ డోర్ లెర్నింగ్ సెంటర్ ద్వారా విద్యా అభివృద్ధిని పెంపొందించుకోవచ్చని అన్నారు. అద్దంకి ఏరియా కో-ఆర్డినేటర్ పులిపాటి వీరయ్య మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించేలా తల్లిదండ్రులు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆట వస్తువులు, పలకలు, బ్లాక్ బోర్డు పంపిణీ చేశారు.

మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కర్లపాలెం

కష్టాలలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎప్పుడు ముందుంటుందని గౌరవాధ్యక్షుడు శ్రీనివాస రావు అన్నారు. కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ మల్లెలవారిపాలేనికి చెందిన గౌరుముచ్చు విజయశాంతి రోడ్డు ప్రమాదానికి గురైన మహిళకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంత నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న పేదవారిని ఆదుకోవడానికి స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ఎందరో పేదలకు అండగా నిలుస్తోందని అన్నారు. సభ్యుల సహాయ సహకారాలతో పేదవారిని ఆదుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఆర్థిక ఇబ్బందులతో సమస్యలు ఎదుర్కొంటున్న పేదవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన

నగదును అందజేస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులు

కోరారు. సమాజంలో ఎంతోమంది ప్రజలు డబ్బును వృథాగా ఖర్చు పెడుతున్నారని, అలా ఖర్చు పెట్టే వాటిలో కొంత నగదు పేదవారికి పంచితే వచ్చే సంతోషమే వేరుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షుడు జంగం దాసు, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, కత్తి రాజు, కోటికలపూడి జయరాం, కందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యనందించండి

ప్రజాశక్తి-సంతమాగులూరు

అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే పిల్లలకు ఆటపాటల ద్వారా అందించే పూర్వ ప్రాథమిక విద్య ద్వారా వారి శారీరక, మానసిక, ఆరోగ్యం పెంపొందుతుందని సిడిపిఓ డి సుధ తెలిపారు. సోమవారం సంతమాగులూరు బీసీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను ఆమె తనిఖీ చేశారు. అక్కడ ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారులకు రంగులను, వివిధ ఆకృతులను, చిన్నచిన్న ఇంగ్లీష్ పదాలను, అంకెలను నేర్పడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని, వారి పూర్వ ప్రాథమిక విద్య పూర్తి సంసిద్ధతతో పూర్తవుతుం దన్నారు. ఈ సందర్భంగా పిపి వన్, పిపి టు, పాఠ్యపుస్తకాల గురించి అవగాహన కల్పించారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. గర్భిణి, బాలింతలకు వైఎస్ఆర్ కిట్లు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ఎండలను తట్టుకునేం దుకు తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాజకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, అనురాధ, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే వైసిపి కవ్వింపు చర్యలు: ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో విధ్వంసక వాతావరణం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని కొందరు వైసీపీ నేతలు టిడిపి నేతలపై కవ్వింపు చర్యలకు పాల్పడడం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రశాంతంగా ఉన్న కొండపి నియోజకవర్గంలో రాజకీయ లబ్ధి కోసం టిడిపి నేతలపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని ఖండిస్తూ సోమవారం ఎమ్మెల్యే ఏలూరి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిని వదిలి స్థానిక ఎమ్మెల్యేని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉన్న వ్యక్తి చేతనైతే అవినీతిని నిరూపించాలే తప్ప కార్యకర్తలను దాడులకు ఉసిగొల్పడం ఏమిటని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని తెలిసి రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నేతలు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నేతలపై దాడులు చేసేందుకు సైతం తెగబడుతున్నారని ఏలూరి ఆరోపించారు. నెల్లూరు, కొండపిలో ఇలాంటి చర్యలకు వైసిపి నేతలు పూనుకోవడం కుట్రలో భాగమే అని అన్నారు. కొందరు నేతలు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించుకోవడం కోసం టిడిపి నేతల ఇంటి ముట్టడికి పిలుపునివ్వడాన్ని ప్రజలు హర్షించరన్నారు. బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న వైసిపి నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని, వారికి త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఏలూరి పేర్కొన్నారు. దళిత ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమన్నారు. ఒక ఎమ్మెల్యే చొక్కా చినిగేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొండపి శాసన సభ్యులు స్వామికి ఎమ్మెల్యే ఏలూరి సంఘీభావం తెలిపారు.

చోడాయపాలెం, అడవులదీవిలను

మండలాలుగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె నియోజకవర్గంలో చోడాయపాలెం, అడవులదీవిలను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం స్పందనలో రేపల్లె ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారథికి వినతిపత్రాన్ని అందజేశారు. జై భీమ్ భారత పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ మరియు బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ రేపల్లె నిజాంపట్నం మండల ప్రజలు తీర ప్రాంతంలో నివసిస్తూ సరైన రవాణా సౌకర్యం లేక ప్రతి విషయంలోనూ మండల కేంద్రానికి చేరుకొని వారి సమస్యలను నెరవేర్చుకునేందుకు ఆర్థికపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నం దున ప్రస్తుతం ఉన్న రేపల్లె నిజాంపట్నం మండల కేంద్రాలకు సుదూరంగా ఉన్న తీర ప్రాంత గ్రామ ప్రజల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణ దృష్ట్యా చోడాయపాలెం, అడవులదీవి నూతన మండలాలు ఏర్పాటు చేయడం న్యాయమైనదని అన్నారు. జై భీమ్ భారత్ పార్టీ ప్రజల తరఫున కోరుతున్నటువంటి న్యాయమైన సహేతుకమైన ప్రజా విన్నపమును ప్రభుత్వ అధికారులు పరిశీలించి చట్టపరమైన టువంటి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ పెనుమాల సుబ్బారావు పార్టీ మండల కన్వీనర్ కర్రా బాబురావు నెరుసు వెంకటరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

29వ రోజు వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

స్థానిక శాఖా గ్రంథాలయంలో 29వ రోజు సోమవారం ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్పోకెన్ ఇంగ్లీష్ ఎస్సే రైటింగ్ కన్వర్జేషన్ ప్రోగ్రామ్ నిర్వహించేందుకు ఫ్యాకల్టీగా సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు వీరు బోధించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు మంద జోసెఫ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సిహెచ్ సుగుణరావు, విద్యార్థినీ

సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు పాల్గొన్నారు.

జనుము సాగును కలియదున్నుకోవాలి: ఏవో

ప్రజాశక్తి-కొల్లూరు

పంట పొలాలకు లాభాన్నిచ్చే పచ్చి రొట్ట ఎరువైన జనుము సాగును ముందుగా రైతులు కలియ దున్నుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 16 రైతు భరోసా కేంద్రాల్లో జనుము విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. రైతులకు 20 కేజీలు చొప్పున 420 రూపాయలకి అందించమన్నట్లు చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండడంతో రైతులు విత్తనాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

నూతన వధూవరులతో ఆనందబాబు

వివాహ వేడుకల్లో మాజీమంత్రి ఆనందబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు(చుండూరు)

చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కొలకలూరి నాగరాజు కుమారుని వివాహ వేడుకల్లో మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను లేవనెత్తారు. దళితులపై వైసిపి నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే అరాచకాలకు తెర లేపిందని, దీనిలో భాగంగానే కొండపి ఎంఎల్ఏ డోలా వీరాంజనేయస్వామిపై రెండుసార్లు అసెంబ్లీ సాక్షిగా దాడులకు పాల్పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనుసన్నల్లోనే దళితులపై ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. దళితులు ప్రజాప్రతినిధులుగా ఎదగడం జగన్మోహన్‌రెడ్డికి ఇష్టముండదని ప్రతిపక్షంలో ఉన్న ఎంఎల్ఏలు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. దళిత ఎంఎల్ఏ డోలా వీరాంజనేయస్వామి పై దాడిని, పోలీస్ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండలం ఎంపీడీవోగా బి రామాంజనేయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరు ఎంపీడీవో కార్యాలయంలో, ఏవోగా పనిచేస్తున్న రామాంజనేయులు సాధారణ బదిలీల్లో భాగంగా, పంగులూరు ఎంపీడీవోగా ఉద్యోగోన్నతి పొంది వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎంవి రమణమూర్తి, ప్రకాశం జిల్లా కొండపి ఎంపీడీవోగా శనివారం నాడే ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఇక్కడ ఎంపీడీవోగా చేరిన రామాంజనేయులు, గత ఏడాది ఇక్కడే ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పనిచేస్తూ, బదిలీపై ముండ్లమూరు మండలం వెళ్లాడు. మళ్లీ బదిలీపై పూర్తిస్థాయి ఎంపీడీవోగా రామాంజనేయులు పంగులూరు రావడం విశేషం.

నేడు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ ఒంగోలు సహకారంతో, క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ మేనేజర్ వై వినీల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రామన్నపేట గ్రామంలో ఎస్టీ పాలేటి నగర్ కాలనీలో వేణుగోపాల స్వామి దేవస్థానం నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. గతంలో ఉన్న దేవస్థానం శిథిలమవడం వల్ల నూతనంగా నిర్మించేందుకు గ్రామపెద్దలు నిర్ణయించారు. దాతల ఆర్థిక సహకారంతో ఉదయం 8 గంటలకు రామన్నపేట పంచాయతీ రెండో మూట సేనాధిపతి బుసల రామలింగేశ్వరరావు ధర్మపత్ని రామలక్ష్మి (మూడో వార్డు మెంబర్) శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు భానుమూర్తి బండ్ల విజయ, కర్ణ కుమార్ స్వామి, షేక్ బాజీ సంఘం పెద్దలు మల్లవరపు చెంచయ్య, వెంకటమ్మ, పుట్ట వెంకటేశ్వర్లు, కృష్ణా యానాది సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రెజ్లింగ్ క్రీడాకారులను లైంగిక వేధింపులకు గురిచేసిన ఆ క్రీడా అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని పలువురు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ విషయమై భారత బచావో పిలుపు మేరకు సోమవారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. దేశానికి పతకాలు తెచ్చిన మహిళల పట్ల ఇటువంటి చర్య లను సమాజం మొత్తం ద్వేషించాలని ఆయన కోరారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు, రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలు అమలవుతున్నాయని, అందులో భాగంగానే లైంగికంగా వేధించిన బిజెపి ఎంపిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మహిళా మల్ల యోధులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఢిల్లీలో రైతు సంఘాలు మద్దతు తెలియజేసి సంఘీభావంగా నిలిచారన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు వెంకటరావు మాట్లాడుతూ అనేక క్రిమినల్ కేసులు, ఎఫ్ఐఆర్ లు నమోదైన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ మహిళా క్రీడాకారుల పట్ల అనైతిక ప్రవర్తనకు ప్రధానమంత్రి మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, బహుజన రచయిత డాక్టర్ నూకతోటి రవికుమార్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు మేడికొండ జార్జి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్, ఐ ఎల్ పి అధ్యక్షులు దాసరి సుందరం, మహిళా సంఘం నాయకులు నల్లూరి క్రాంతి, ప్రజాస్వామ్యవాదులు ఏ సుబ్రహ్మణ్యం, రచయిత రెడ్ స్టార్ జిల్లా నాయకులు పిన్నిక శ్రీను పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజాన్ని సృష్టిద్దాం..

ప్రజాశక్తి-మార్కాపురం

కాలుష్య రహిత సమాజాన్ని సృష్టించేందుకు అందరూ కృషి చేయాలని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి కోరారు. స్థానిక ఇందిర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెన్నా హనుమారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్, డిప్లమో విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. కాలుష్య రహిత సమాజాన్ని సృష్టిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, డాక్టర్ ఉషా ఈశ్వరన్ సమక్షంలో ఫాకల్టీ/ స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ కె. రాజశేఖర్‌రెడ్డి, కె.సురేంద్రరెడ్డి, షేక్ అబ్దుల్ కలాం, జె.సాయి బాబా, సి.పుష్పలత, ఎన్.సత్యవాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

మాజీ వైస్ ఎంపిపి కుందురు కృష్ణమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని మండల ప్రజ పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. చదువు ఉపాధి అవకాశాల కోసం... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వానికి దోహదపడతాయిన అభిప్రాయపడ్డారు. స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదాన ప్రాంగణంలో రాయల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ తరగతులు ఆదివారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. రాయల్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డికె రహమతుల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కుందురు కృష్ణమోహన్ ప్రసంగిస్తూ పిల్లలకు నేటి కాలంలో క్రీడల యందు ఆసక్తి కొరవడిందన్నారు. ఇలాంటి వేసవి శిక్షణ ద్వారా క్రీడలపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఎపిసిపిడిసిఎల్ ఏఇ యేర్వ నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. శిక్షణలో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు, కార్మికులు

ఒడిశా రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒడిశా లోని రైలు ప్రమాదంలో మరణించిన వారికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్షణమే ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నగర నాయకులు ఎద్దు రవికుమార్, సిహెచ్ అక్కేశ్వరరావు, శీలం గిరిబాబు, మన్యం బాబు, పి పద్మ, బి రామారావు పాల్గొన్నారు.

కమిషనర్ స్పందనకు 9 ఫిర్యాదులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సోమవారం తన ఛాంబర్లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయనకి తొమ్మిది ఫిర్యాదులు అందాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదులు, పారిశుద్ధ్య విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదులు, రెవెన్యూ విభాగానికి సంబంధించి మూడు ఫిర్యాదులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.వెంకటేశ్వర్లు, ఇంజనీర్ కె మాల్యాద్రి, హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

జెవివి గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని ప్రగతి నర్సింగ్ హోమ్‌లో జనవిజ్ఞానవేదిక సభ్యత నమోదు గోడ పత్రిక ఆవిష్కరణ నిర్వహించారు. జన విజ్ఞానవేదిక నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. జనవిజ్ఞానవేదికలో సభ్యులుగా చేరాలని మూఢనమ్మకాలపై ప్రజల్లో అవ గాహన తీసుకురావాలని శాస్త్రీయ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంగా నిలవాలని కోరారు. ఈనెల 17 18 తేదీల్లో భారీ సభ్యత నమోదు కోసం అందరూ కష్టి చేయాలి అన్నారు. జూలైలో మండల మహాసభలు. ఆగస్టులో జిల్లా మహాసభలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కోటపాటి నారాయణ, టి.రామ్మూర్తి, వి.ఆనంద్ కుమార్, ఎస్ సునీల్ కుమార్ రెడ్డి, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ,ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై సత్వర చర్యలు: ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా స్పందన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎస్‌పి కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో ఎయస్‌పి అడ్మిన్ కె.నాగేశ్వరరావు, డిఎస్‌పి లు శ్రీనివాసరావు, బి.మరియదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ

ప్రజాశక్తి-మార్కాపురం

వేసవి క్రీడా నట శిక్షణ శిబిరము ముగిసింది. శ్రీ కోడి రామమూర్తి క్రీడా సంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గత నెల రోజుల నుండి సోమవారం వరకు నిర్వహించారు. శిక్షణలో భాగంగా ఫుట్‌బాల్, వాలీబాల్, బాక్సింగ్, నట శిక్షణ తరగతులను ముగింపజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు స్వాగతం పలకగా సభకు సంస్థ అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కలనూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తూజీ సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, వాసవి వనిత క్లబ్ వ్యవస్థాపకులు వరలక్ష్మి, మార్కాపురంలోని వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం నిర్వాహకులు, ప్రముఖ కాంట్రాక్టర్ బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఫుట్‌బాల్ కోచ్ ఉప్పు రామకష్ణ, వ్యక్తిత్వ వికాసం ట్రైనర్ నారాయణ, పిన్నిక శివ, ఏర్వ శ్రీనివాసులు, సీనియర్ బాక్సర్ కె.వంశీకృష్ణ, ధూపాటి పిక్కిలి మహేష్, ప్రోగ్రాం ఆర్గనైజర్ వెన్నా కళ్యాణ్ పాల్గొన్నారు.

నిరసన తెలిపితే చంపేస్తారా?

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ప్రభుత్వ టెర్రరిజం నడస్తోందని, నిరసన తెలిపితే చంపేస్తారా అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దనరావు విమర్శించారు. కొంతమంది పోలీసులు అధికారపార్టీ పెద్దలకు తొత్తులుగా మారిపోయారని, వైసిపి పెద్దలు చెప్పినట్లు చేయడమే తమ విధిగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతిపక్షపార్టీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి ఇంటి ముట్టడికి వైకాపా నాయకులు పిలుపునిస్తే ఎమ్మెల్యేకు రక్షణ కల్పించాల్సిందిపోయి ముట్టడికి సహకరిస్తారా ఇదేనా శాంతిభద్రతలు కాపాడటమంటే అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై నిరసన తెలిపితే వారి కుటుంబ సభ్యులపై కక్ష తీర్చుకుంటున్నారన్నారు. సుధాకర్ అనే టిడిపి నేత నిరసన ర్యాలీలో పాల్గొన్నారని ఆయన భార్య హనుమాయమ్మను వైసిపి నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి చంపడం చేస్తుంటే ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందన్నారు. నిరసన తెలిపితే చంపేస్తారా, ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా, అధికారపార్టీ పెద్దలకు వత్తాసు పలుకుతూ అమాయకులకు అన్యాయం చేయడమే పోలీసుల పనా.? అని దామచర్ల ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్‌పి ఈ దారుణంపై వెంటనే స్పందించి దోషులను అరెస్టు చేయాలని, సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అధికార పార్టీ గూండాల నుంచి ప్రతిపక్ష నేతలకు రక్షణ కల్పించాలని కోరారు.

హనుమాయమ్మ కుటుంబానికి

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి
- ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టంగుటూరు మండలం రాయవారిపాలెం గ్రామ అంగన్‌వాడీ వర్కర్ సవలం హనుమాయమ్మను ట్రాక్టర్‌తో గుద్ది చంపిన సవలం కొండలరావును వెంటనే అరెస్టు చేయాలని, 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఇ.అన్నపూర్ణ మాట్లాడుతూ సవలం హనుమాయమ్మ స్కూల్‌కి వెళ్ళిందని, ఊరిలో 4 రోజుల నుంచి మంచినీటి ప్లాంట్ చెడిపోవటంతో ఆయా వంట చేస్తుందన్నారు. తను మంచినీళ్ళు తీసుకురావటానికి బాటిల్స్ తీసుకొని బయటకు వచ్చిన నేపథ్యంలో సవలం కొండలరావు అతి దారుణంగా ట్రాక్టర్‌తో గుద్ది చంపివేశారన్నారు. ఆమెకు ఇద్దరు పిల్లలని, పాప ఎంటెక్ చదువుతుండగా, బాబు ఉద్యోగ అన్వేషణలో ఉన్నారన్నారు. ఆ కుటుంబానికి ఆధారమైన హనుమాయమ్మను చంపటం దారుణమన్నారు. నిందితుడు కొండలరావును వెంటనే అరెస్టు చేయాలని, హనుమాయమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా ఉప రవాణా కమిషనర్‌గా సుశీల

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

బాధ్యతలు స్వీకరిస్తున్న ఉప రవాణా కమిషనర్‌గా సుశీల

జిల్లా ఉపరవాణా కమిషనర్‌గా ఆర్.సుశీల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డిటిసి ఇన్‌ఛార్జిగా ఉన్న బి.చందర్ ఆమెకు ఛార్జి అందజేశారు. ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ ప్రజలకు రవాణా శాఖ సేవలు పూర్తిస్థాయిలో అందేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన కొత్త విధానాలతో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండే విధంగా సిబ్బందికి తగిన తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల బస్సులు పూర్తి ఫిట్‌నెస్ తో ఉండాలని, ఎవరైనా యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. తాను గతంలో ఇదే కార్యాలయంలో చేసిన అనుభవం ఉందని, అందువల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించడంతో తన కృషి ఉంటుందన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

స్పందన ఫిర్యాదులను సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అధికారులతో ఎస్పీ మాట్లాడి అందిన ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, పోలీసు స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యలతో 61 మంది ఫిర్యాదుదారులు ఎస్పీ ముందు తమ సమస్యను తెలియజేశారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.